న్యూస్‌రీల్

పెంపుడు కుక్కలకు టీకాలు



టీకాలు వేస్తున్న డాక్టర్ రాకేశ్‌శర్మ

భీమారం: మండలకేంద్రంలోని పశువైద్యశాలలో పెంపుడు కుక్కలకు శుక్రవారం రేబిస్ వ్యాధి నిరోధక టీకాలు వేశారు. కొన్ని రోజులుగా పిచ్చికుక్కలు స్వైర విహారం చేస్తూ పశులతో పాటు ప్రజలపై దాడి చేస్తూ గాయపరుస్తున్నాయని డాక్టర్ రాకేశ్‌శర్మ తెలిపారు. ఈ నేపథ్యంలో ముందస్తుగా పెంపుడు కుక్కలను టీకా వేసే కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది నర్సింహులు, సంపత్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు 50శాతం నిధులు కేటాయించాలి

పాతమంచిర్యాల: పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో బీసీల సంక్షేమానికి 50శాతం నిధులు కేటాయించాలని బీసీ సంఘాల ఐక్యవేదిక సీనియర్ నాయకులు వంగల దయానంద్ అన్నారు. జిల్లా కేంద్రంలోని జన్మభూమినగర్‌లో శుక్రవారం నిర్వహించిన బీసీ సంఘాల ఐక్యవేదిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు శనివారం నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో బీసీ జనాభా ప్రాతిపదికన బడ్జెట్ రూపకల్పన చేయాలన్నారు. కార్యక్రమంలో బీసీ సంఘాల ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ గుమ్ముల శ్రీనివాస్, నాయకులు రవీందర్, సిరాజ్, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

ఉచిత వైద్యశిబిరం



వైద్య పరీక్షలు చేయించుకుంటున్న సీఐ

చెన్నూర్‌రూరల్: మండలంలోని కిష్టంపేట గ్రామంలో బాల్క ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతిమ ఆసుపత్రి సహకారంతో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. జెడ్పీటీసీ మోతె తిరుపతి, ఎంపీపీ మంత్రి బాపు, వైస్ ఎంపీపీ వెన్నపురెడ్డి బాపురెడ్డి, సీఐ ప్రవీణ్‌కుమార్ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. వైద్యులు పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. శిబిరంలో సర్పంచ్ బుర్ర రాకేష్‌గౌడ్, ఉప సర్పంచ్ ముకుందరెడ్డి, ఎంపీటీసీ నగావత్ శ్రీనివాస్, ఎంపీడీవో టి.శ్రీనివాస్, ఎంపీవో అజ్మత్ అలీ, ఎస్సై మహేందర్, ఏవో కవిత, ఈజీఎస్ ఏపీవో గంగాభవాణి, వైద్య బృందం పాల్గొన్నారు.

అంబులెన్స్ తనిఖీ

దండేపల్లి: దండేపల్లి అంబులెన్స్‌ను ఉమ్మడి జిల్లా ప్రోగ్రాం మేనేజర్ స్మామ్రాట్, ఎఫ్‌సీ జనార్దన్, మంచిర్యాల ఈఎంఈ కొండల్‌రావు శుక్రవారం తనిఖీ చేశారు. అంబులెన్స్ రికార్డులతో పాటు వైద్య పరికరాలు పరిశీలించారు. ఈఎంటీ జనార్దన్, తిరుపతి, పైలెట్ గోపి ఉన్నారు.

వీధి దీపాలు ఏర్పాటు చేయాలి

శ్రీరాంపూర్: ఎస్సార్పీ 3గని నుంచి రాయల్ టాకీస్ వరకు ఉన్న సింగరేణి దారిలో వీధి దిపాలు ఏర్పాటు చేయాలని ఏఐటీయూసీ డెప్యూటీ ప్రధాన కార్యదర్శులు ఎస్కే బాజీసైదా, కే వీరబద్రయ్య, కేంద్ర కార్యదర్శి ముస్కె సమ్మయ్య శుక్రవారం ఒక ప్రకటనలో యాజమాన్యంను డిమాండ్ చేశారు. నిత్యం గనులకు డ్యూటీలకు వచ్చే కార్మికులు రాత్రి బదిలీల్లో వీధి దీపాలు లేక తీవ్ర ఇబ్బంది పడుతున్నారన్నారు. రోడ్డు ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని, ఉన్నతాధికారులు స్పందించి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

పదో తరగతిలో పది గ్రేడ్ సాధించాలి



పాఠాలు బోధిస్తున్న అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్

భీమిని: పదో తరగతి ఫలితాల్లో పది గ్రేడ్ సాధించాలని జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్ అన్నారు. శుక్రవారం కన్నెపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు పాఠాలు బోధించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు. అనంతరం మన ఊరు–మన బడిలో భాగంగా డైనింగ్ హాల్, షెడ్డు పనులను పరిశీలించారు. పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కన్నెపల్లిలో రేషన్ దుకాణం తనిఖీ చేశారు. తహసీల్దార్ రాంచందర్, ఆర్ఐ కిషన్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సంజీవ్ పాల్గొన్నారు.

మహిమాన్వితం.. కేతేశ్వర ఆలయం

- 9వ వార్షికోత్సవానికి సర్వం సిద్ధం
- నేటి నుంచి కార్యక్రమాలు షురూ



ఈర్లగుట్టపై ఏర్పడిన కేతేశ్వర స్వామి ఆలయం

జన్నారం: మండలంలోని పొనకల్ గ్రామ సమీపంలో అటవీ ప్రాంతంలో ఈర్లగుట్టపై బండ రాళ్ల మధ్యన శ్రీ కంకాలమ్మ సమేత కేతేశ్వర స్వామి స్వయంభువుగా వెలువగా భక్తులు ఆలయాన్ని నిర్మించారు. చుట్టూ చెట్లు, అటవీ ప్రాంతం ఉండడంతో వినాయకుడు, సరస్వతీ మాత, ఆంజనేయస్వామి, నల్లపోచమ్మ ఆలయాలను కూడా నిర్మించారు. గుట్టపై ఆలయం ఉండటంతో దాతల సహకారంతో నీటి సౌకర్యం కల్పించారు. ఐదు సంవత్సరాల క్రితం మహేంద్ర సంఘం ఆధ్వర్యంలో ఆలయానికి మెరుగులు దిద్ది, ప్రతీ సంవత్సరం వార్షికోత్సవం జరుపుతున్నారు.

9వ వార్షికోత్సవం జాతర..

ఏటా కేతేశ్వర కంకాలమ్మ ఆలయం వద్ద మహేంద్ర సంఘం ఆధ్వర్యంలో జాతర నిర్వహిస్తున్నారు. 28న శనివారం సప్తమిశివైంగ, సహిత పరివార దేవతలకు పంచామృత అభిషేకం, ఉత్సవ విగ్రహాలను పురవీధుల్లో ఊరేగింపు చేయనున్నట్లు, 29న ఆదివారం తొమ్మిదో వార్షికోత్సవం సందర్భంగా శ్రీ కేతేశ్వర కంకాలమ్మ దేవతలకు ప్రత్యేక పూజలు జరిపి జాతర ప్రారంభించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. దాతల సహకారంతో ఆలయం వద్ద భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించినట్లు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి, స్వామి కృపకు పాత్రులు కావాలని కోరారు. అనంతరం అన్నదానం కార్యక్రమం ఉంటుందని ఆలయ కమిటీ చైర్మన్ నర్సింగరావు, వైస్ చైర్మన్ చిలువేరు నర్సయ్య తెలిపారు.

మహిమగల దేవుడు



ఏళ్ల క్రితం ఈర్లగుట్టపై స్వయంభువుగా వెలసిన కేతేశ్వర స్వామి చాలా మహిమ గల దేవుడు. ఏటా మూడు రోజులు జాతర నిర్వహిస్తున్నారు. జన్నారం మండలం భక్తులే కాకుండా ధర్మపురి, మంచిర్యాల జిల్లా నుంచి భక్తులు వస్తారు. జాతర సమయంలోనే కాకుండా ప్రతీ సోమవారం స్వామి వారికి పూజలు జరుగుతాయి.

– భూమయ్య స్వామి, పూజారి



కేతేశ్వర స్వామి

బీఆర్‌ఎస్ హయాంలోనే పల్లెలు అభివృద్ధి

- ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న గ్రామస్తులు

తాండూర్: బీఆర్‌ఎస్ హయాంలోనే పల్లెల అభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు. మండలంలోని అచ్చులాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని గంపలపల్లి వాగుపై రూ.18లక్షల అంచనాతో నిర్మించే కల్వర్టుకు శుక్రవారం ఆయన భూమి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గంపలపల్లి బీటీ రోడ్డు మరమ్మతుకు రూ.2.60కోట్లు, కొమ్ముగూడెం బీటీ రోడ్డు మరమ్మతుకు రూ.18లక్షలు, బోయపల్లి బోర్డు నుంచి కాసిపేట గ్రామానికి వెళ్లే రోడ్డు మరమ్మతుకు రూ.33లక్షలు, మల్లన్న గుట్ట నుంచి రేచిని గ్రామానికి వెళ్లే బీటీరోడ్డు మరమ్మతుకు రూ.60లక్షలు, అచ్చులాపూర్, చాకేపల్లి గ్రామాలకు నిర్మించే కొత్తరోడ్డు కోసం రూ.2కోట్ల చొప్పున నిధులు మంజూరైనట్లు తెలిపారు. కల్వర్టు నిర్మాణానికి కృషి చేసిన ఎమ్మెల్యే చిన్నయ్యను పూలమాల వేసి శాలువాతో గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ పూసాల ప్రణయ్‌కుమార్, వైస్ ఎంపీపీ దాగం నారాయణ, సర్పంచ్ దాగం శంకరమ్మ, ఉపసర్పంచ్ అడ్వాల సత్యనారాయణ, ఏఎంసీ డైరెక్టర్ గట్టు సంతోష్‌కుమార్, మాజీ జెడ్పీటీసీ మంగపతి సురేష్‌బాబు, ఏఎంసీ మాజీ డైరెక్టర్ కొడిపాక రంజిత్, గ్రామస్తులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరిస్తా

కాసిపేట: సోమగూడంలోని సమస్యలు వీలైనంత త్వరగా పరిష్కరిస్తానని క్రీడా మైదానంలో రెండు నెలల్లో ఓపెన్‌జిమ్ ఏర్పాటు చేయనున్నట్లు బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య తెలిపారు. సోమగూడంలో శుక్రవారం చికెన్ సెంటర్‌ను ఎమ్మెల్యే ప్రారంభించగా స్థానిక నాయకులు, యువకులు పలు సమస్యలపై ఎమ్మెల్యేకు విన్నవించారు. సర్పంచ్ ప్రమీలగౌడ్ ప్రభుత్వ స్థలాన్ని కొందరు కబ్జా చేస్తున్నందున దానిపై చర్యలు తీసుకొని పేదలకు డబుల్‌బెడ్‌రూం ఇళ్లకు కేటాయించాలని వినతిపత్రం సమర్పించారు. స్థానిక యువకులు టోల్ గేట్ వ్యవహారంపై ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. దీంతో ఎమ్మెల్యే ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ యువత ఉద్యమాలు మరిచిపోయారని స్థానికులు సైతం ఏ సమస్య వచ్చినా బయటకు వెళ్లడం లేదని, ఆందోళనలు చేపట్టి సమస్య పరిష్కరించుకోవాలని తాను మద్దతివ్వనున్నట్లు తెలిపారు. ఆయన వెంట సోమగూడెం(బి) సర్పంచ్ ప్రమీలగౌడ్, సోమగూడం(కె) సర్పంచ్ శంకర్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'కంటి వెలుగు' శిబిరాల పరిశీలన



కోటపల్లి: శిబిరంలో మాట్లాడుతున్న కలెక్టర్



లక్సెట్టిపేటలో డిప్యూటీ డీఎంహెచ్‌వో పరిశీలన



భీమారంలో...

కోటపల్లి: స్థానికంగా ఏర్పాటు చేసిన 'కంటి వెలుగు' శిబిరాన్ని కలెక్టర్ భారతీ హోళ్లీకేరి శుక్రవారం ఆకస్మికంగా పరిశీలించారు. రిజిస్టర్ల నమోదు, పరీక్ష విభాగం, కళ్లద్దాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలు కంటి పరీక్షలు చేసుకునేలా చూడాలని, లక్ష్యం పూర్తి చేయాలని సూచించారు. ఆమె వెంట ఎంపీపీ సురేఖ, ఎంపీడీవో భాస్కర్, సర్పంచ్ రాజక్క ఉన్నారు.

లక్సెట్టిపేట: మున్సిపాలిటీ పరిధిలోని ఇటిక్యాలలో నిర్వహిస్తున్న కంటి వెలుగు కేంద్రాన్ని డిప్యూటీ డీఎంహెచ్‌వో విజయనిర్మల శుక్రవారం పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడి రికార్డులు పరిశీలించారు. సౌకర్యాలు కల్పించాలని, ఎటువంటి ఇబ్బందులు ఉన్న తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది గఫూర్, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

చెన్నూర్: పట్టణంలోని మూడో వార్డులో శుక్రవారం కంటి వెలుగు శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి కళ్లద్దాలు, మందులు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నవాజొద్దీన్, కౌన్సిలర్ సుధాకర్, బీఆర్‌ఎస్ నాయకులు రాంలాల్‌గిల్డా, బత్తుల సమ్మయ్య, మానిశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

భీమారం: స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రంలో కంటి పరీక్షలు కొనసాగుతున్నాయి. అవసరం ఉన్నవారికి అద్దాలు ఇస్తున్నట్లు, అవసరమున్న వారిని గుర్తించి ఒకేసారి ప్రభుత్వపరంగా ఆపరేషన్లు చేయనున్నట్లు వైద్యులు కమలాకర్ తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ గద్దె రాంరెడ్డి, కార్యదర్శి శ్రీనివాస్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.



చెన్నూర్‌లో...

ఘనంగా టీబీజీకేఎస్ ఆవిర్భావ దినోత్సవం



శ్రీరాంపూర్: కేక్ కట్ చేస్తున్న నాయకులు



కేక్ కట్ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ శ్వేత

శ్రీరాంపూర్: గుర్తింపు సంఘం టీబీజీకేఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆ యూనియన్ నేతలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అన్ని గనులపై పిట్ సెక్రెటరీల ఆధ్వర్యంలో యూనియన్ జెండాలు ఎగురవేశారు. నస్పూర్ కాలనీలోని ఆ యూనియన్ కార్యాలయం వద్ద జరిగిన వేడుకల్లో యూనియన్ బ్రాంచీ ఉపాధ్యక్షుడు కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి జెండా ఆవిష్కరించి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2003లో దివంగత ప్రొఫెసర్ జయశంకర్ సార్ చేతుల మీదుగా టీబీజీకేఎస్ ఏర్పాటైనట్లు, నాటి నుంచి కార్మికుల హక్కుల సాధనకు పని చేస్తున్నామన్నారు. గుర్తింపు సంఘంగా ఎన్నో హక్కులు, సదుపాయాలు కార్మికవర్గానికి కల్పించామన్నారు. కార్యక్రమంలో ఆ యూనియన్ కేంద్ర ఉపాధ్యక్షులు డి.అన్నయ్య, మంద మల్లారెడ్డి, బ్రాంచీ నాయకులు వెంగళ కుమారస్వామి, పెట్టం లక్ష్మణ తదితరులు పాల్గొన్నారు.

బెల్లంపల్లి: తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం(టీబీజీకేఎస్) ఆవిర్భావ వేడుకలను బెల్లంపల్లిలో ఘనంగా నిర్వహించారు. బజారు ఏరియాలోని టీబీజీకేఎస్ కార్యాలయం ఎదుట పతాకావిష్కరణ చేసి కేక్ కట్ చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేత, వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, టీబీజీకేఎస్ నాయకులు పాల్గొని తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం పుట్టుక, తదనంతర పరిణామాలు, కార్మికుల శ్రేయస్సు కోసం పాటుపడుతున్న తీరు గురించి వివరించారు. రాష్ట్రంలో బీఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత సింగరేణి కార్మికుల కోసం చేస్తున్న కృషిని తెలిపారు. కార్యక్రమంలో టీబీజీకేఎస్ సెంట్రల్ కమిటీ కార్యదర్శి ప్రకాష్, సభ్యుడు జి.రాజలింగు, ఏరియా ఉపాధ్యక్షుడు ఎం.శ్రీనివాసరావు, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు బొడ్డు నారాయణ, నాయకులు ఎరుకల సుందర్‌రావు, ఎలిగేటి శ్రీనివాస్, రవి, రమేష్, సముద్రాల మురళి పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

రామకృష్ణాపూర్: మందమర్రి ఏరియాలోని ఆర్‌కే1ఏ గని, ఓపెన్‌కాస్ట్ గనిలో టీబీజీకేఎస్ ఆవిర్భావ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి, యూనియన్ జెండాలు ఆవిష్కరించారు. కార్మికుల సమస్యల పరిష్కారంలో తమ యూనియన్ ముందుందని గుర్తింపు సంఘం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలన్నింటిని తమ సంఘం నెరవేర్చిందన్నారు. కార్యక్రమంలో ఆర్‌కే 1ఏ, ఓసీ పిట్ కార్యదర్శులు బండారి భిక్షపతి, రాజ్ కుమార్, నాయకులు సత్యనారాయణ, హెచ్.రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి



చెన్నూర్‌రూరల్: కిష్టంపేటలో



మందమర్రిలో రోడ్డు శుభ్రం చేస్తూ...

చెన్నూర్‌రూరల్: మండలంలోని కిష్టంపేటతో పాటు పలు గ్రామాల్లో శుక్రవారం 'గ్రీన్ ఫ్రైడే' నిర్వహించారు. పరిసరాల్లో చెత్త, చెదారం శుభ్రం చేశారు. మొక్కలకు నీరు పోశారు. కార్యక్రమంలో ఎంపీపీ మంత్రి బాపు, జెడ్పీటీసీ మోతె తిరుపతి, వైస్ ఎంపీపీ వెన్నపురెడ్డి బాపురెడ్డి, సర్పంచ్ రాకేష్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ చల్ల రాంరెడ్డి, ఎంపీటీసీ నగావత్ శ్రీనివాస్, ఎంపీడీవో టి.శ్రీనివాస్, సీఐ ప్రవీణ్‌కుమార్, ఎస్సై మహేందర్, ఈజీఎస్ ఏపీవో గంగాభవాణి, ఏవో కవిత, తదితరులు పాల్గొన్నారు.

మందమర్రిరూరల్: మండలంలోని అందుగులపేటలో గ్రీన్ ఫ్రైడే సందర్భంగా సర్పంచ్ తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో రోడ్లు శుభ్రం చేసి రోడ్డుకిరువైపులా మొక్కలు నాటి నీరు పోశారు. కార్యక్రమంలో ఎంపీడీవో శశికళ, కార్యదర్శి నరేష్, ఉపాధి హామీ సిబ్బంది ఉన్నారు.

వేమనపల్లి: మండలంలోని నాగారం గ్రామపంచాయతీని మొబైల్ ఇన్‌స్పెక్షన్ యాప్‌లో భాగంగా ఎంపీవో బాపురావు సందర్శించారు. ప్రతి గ్రామపంచాయతీలో పరిసరాల పరిశుభ్రత పాటించాలని సిబ్బందికి సూచించారు. గ్రీన్‌ఫ్రైడేలో భాగంగా మొక్కలకు నీరు అందించాలని ఆదేశించారు. ఆయన వెంట సర్పంచ్ స్వరూపారాణి, కార్యదర్శి సంతోష్‌రెడ్డి, ఎఫ్ఏ దుర్గయ్య పాల్గొన్నారు.

'ఒత్తిడి అధిగమించడానికే పరీక్ష పే చర్చ'



విద్యార్థులతో మాట్లాడుతున్న రఘునాథ్

పాతమంచిర్యాల: పరీక్షల సమయంలో విద్యార్థులు ఒత్తిడిని అధిగమించి పరీక్షలకు ఎలా సిద్ధం కావాలో చెప్పేందుకు ప్రధాని నరేంద్రమోడీ పరిక్ష పే చర్చ కార్యక్రమం చేపట్టినట్లు బీజేపీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఉషోదయ పాఠశాలలో శుక్రవారం 10వ తరగతి విద్యార్థులకు 'పరీక్ష పే చర్చ' మోడీ ప్రసంగాన్ని డిజిటల్ స్క్రీన్ ఏర్పాటు చేసి చూపించారు. విద్యార్థులు పరీక్షల సమయంలో ఒత్తిడిని అధిగమించడానికి మెళుకువలు వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వివాహ పరిచయ వేదికను విజయవంతం చేయండి



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న సంఘం నాయకులు

భీమారం: పద్మశాలీ నూతన వధూవరుల పరిచయ వేదికను ఈ నెల 29న నస్పూర్ మండలంలోని సింగరేణి గార్డెన్‌లో ఉదయం 10గంటలకు నిర్వహిస్తున్నట్లు పరిచయ వేదిక నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. పరిచయ వేదిక కరపత్రాలను శుక్రవారం జిల్లా కేంద్రంలో, నస్పూర్, భీమారం మండలకేంద్రాల్లో ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సింగరేణి కాలరీస్ కంపెనీ శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ సంజీవరెడ్డి, తెలంగాణ పద్మశాలీ సంఘం రాష్ట్ర నాయకులు హాజరుకానున్నట్లు తెలిపారు. వివాహ పరిచయ వేదికలో పాల్గొనేవారు రూ.1116 చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. హాజరయ్యేవారు వధువు, వరుడులతో పాటు వారి తల్లిదండ్రులు మాత్రమే హాజరు కావాలన్నారు.

దుర్గం పండిట్ మ్యారేజ్ గార్డెన్ ప్రారంభం



గార్డెన్‌ను ప్రారంభిస్తున్న ఎంపీ వెంకటేష్ నేత, ఎమ్మెల్యేలు దివాకర్ రావు, చిన్నయ్య

పాతమంచిర్యాల: జిల్లా కేంద్రంలోని పాత మంచిర్యాలలో దుర్గం పండిట్ మ్యారేజ్ గార్డెన్‌ను గురువారం రాత్రి ఎంపీ వెంకటేష్ నేత, మంచిర్యాల, బెల్లంపల్లి ఎమ్మెల్యేలు నడిపెల్లి దివాకర్‌రావు, దుర్గం చిన్నయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు నడిపెల్లి విజిత్‌రావు, మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య, వైస్ చైర్మన్ గాజుల ముఖేష్‌గౌడ్, ఏఎంసీ చైర్మన్ పల్లె భూమేష్, స్థానిక కౌన్సిలర్ బొలిశెట్టి సునీత కిషన్, నేత కానీ సంఘం రాష్ట్ర నాయకులు భువన చంద్ర, దుర్గం నర్సయ్య, ఆర్‌కే నేతకానీ, దుర్గం రాజేష్, కలలి నర్సయ్య, గొల్ల రాయమల్లు, దుర్గం సంతోష్, యువరాజ్, జుమ్మిడి గోపాల్, నాగుల అశోక్, ఈసరపు మొగిళి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

సంతాప సభ

నస్పూర్: మున్సిపల్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తూ గురువారం గుండెపోటుతో మృతి చెందిన బొమ్మెన రాజేందర్ చిత్రపటానికి మున్సిపల్ చైర్మన్ ఈసంపల్లి ప్రభాకర్, కమిషనర్ రమేశ్ పూలమాల వేసి నివాళి అర్పించారు. మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సంతాప సభలో చైర్మన్, కమిషనర్‌తో పాటు కౌన్సిలర్లు, సిబ్బంది రెండు నిమిషాలు మౌనం పాటించి ఘన నివాళి అర్పించారు.

పుస్తకాల పంపిణీ

బెల్లంపల్లి: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రచించిన ఎగ్జామ్ వారియర్స్ పుస్తకాలను శుక్రవారం బెల్లంపల్లిలో పంపిణీ చేశారు. బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి శ్రీ కృష్ణ దేవరాయలు ఆధ్వర్యంలో పలు పాఠశాలల విద్యార్థులకు అందజేశారు.

ఇళ్ల స్థలాలు కేటాయించండి

వేమనపల్లి: నీల్వాయి ప్రాజెక్టు కట్ట కింద ఉన్న మామడ గ్రామస్తులకు పునరావాస ప్యాకేజీ కింద ఇళ్ల స్థలాలు కేటాయించాలని శుక్రవారం తహసీల్దార్ రాజ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. గ్రామస్తులు లింగరాజు, రాజన్న ఉన్నారు.

తండ్రి జ్ఞాపకార్థం మొక్కలు నాటి...

కాసిపేట: మండలంలోని సోమగూడం(కె) గ్రామ పంచాయతీకి చెందిన భూపతిరాజు గత సంవత్సరం గుండెపోటుతో మృతి చెందగా శుక్రవారం తండ్రి సంవత్సరికాన్ని పురస్కరించుకొని అతడి కుమారుడు ప్రేమ్‌కుమార్, కుటుంబ సభ్యులంతా కలిసి గ్రామంలో 100కుపైగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో సర్పంచ్ శంకర్, ఉపసర్పంచ్ రాకేష్, ఎంపీటీసీ రాంచందర్, యూత్ నాయకులు వినోద్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణం ఆపాలి

మందమర్రిరూరల్: మందమర్రి మున్సిపాలిటీలో 1/70 ఏజెన్సీ చట్టం అమల్లో ఉన్నా అక్రమ నిర్మాణాలు నిలువరించడంలో అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని, వాటిని వెంటనే ఆపాలని బీఎస్పీ జోనల్ మహిళా కన్వీనర్ మద్దెల భవానీ డిమాండ్ చేశారు. వెంటనే నిలువరించకపోతే పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టనున్నట్లు హెచ్చరించారు.

ఘనంగా ఎలక్ట్రీషియన్స్ డే

పాతమంచిర్యాల/మందమర్రిరూరల్: ఎలక్ట్రీషియన్స్ డే సందర్భంగా జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ ఎలక్ట్రీషన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. మందమర్రి మార్కెట్ ఏరియాలో ఎలక్ట్రీషియన్స్ దినోత్సవాన్ని ప్రైవేట్ ఎలక్ట్రీషియన్‌లు ఘనంగా జరుపుకున్నారు. మోటర్‌సైకిల్ ర్యాలీ నిర్వహించారు.

కాలువ నిర్మాణ పనులకు భూమిపూజ

మందమర్రిరూరల్: మండలంలోని పొన్నారంలో రూ.5లక్షల జెడ్పీ నిధులతో చేపట్టిన కాలువ నిర్మాణ పనులకు ఎంపీపీ గుర్రం మంగ శుక్రవారం భూమిపూజ చేశారు. జెడ్పీటీసీ వేల్పుల రవి, ఉప సర్పంచ్ రవీందర్‌రావు, నాయకులు ఉన్నారు.

రోగులకు పండ్లు పంపిణీ

బెల్లంపల్లి: హజరత్ తాజొద్దిన్ బాబా జయంతిని శుక్రవారం బెల్లంపల్లిలో నిర్వహించారు. ఆల్ ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో జయంతిని నిర్వహించి ధానధర్మాలు చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రైల్వేస్టేషన్, కాల్‌టెక్స్ ప్రాంతాల్లో యాచకులకు అన్నదానం, బట్టల పంపిణీ చేశారు.

విరాళం అందజేత

మందమర్రిరూరల్: పట్టణంలోని బుర్దగూడెం సమీపంలో నిర్మించే మహంకాళి అమ్మవారి ఆలయ నిర్మాణానికి భూపాలపల్లికి చెందిన సలిమెల పద్మ–సదానందం దంపతులు రూ.45వేలు విరాళంగా అందించినట్లు ఆలయ నిర్వాహకులు మంధని సతీష్ తెలిపారు.